కింద పడిపోయిన తెలంగాణ క్రీడాప్రాంగణం బోర్డును నిలబెట్టిన దృశ్యం

క్రీడాప్రాంగణం బోర్డును సరిచేసిన అధికారులు

హత్నూర, జూలై 15: హత్నూర మండలం బ్రాహ్మణగూడ శివారులో నేలకొరిగిన తెలంగాణ క్రీడా ప్రాంగణం బోర్డును సోమవారం అధికారులు సరిచేశారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన 'క్రీడాప్రాంగణాలపై నిర్లక్ష్యపు నీడ' కథనానికి ఈజీఎస్ ఏపీఎం ప్రవీణ్‌కుమార్ స్పందించారు. కిందపడిపోయిన బోర్డును సరిచేసి యథావిధిగా నిలబెట్టినట్లు తెలిపారు.

సర్కారు బడులకు తాళం

- మండలంలో మూతబడిన మూడు పాఠశాలలు
- ఉపాధ్యాయులు లేక తెరుచుకోని బడి తలుపులు

నాగల్‌గిద్ద, జూలై 15: ఉపాధ్యాయులు లేక మండలంలోని మూడు ప్రాథమిక పాఠశాలు మూతబడ్డాయి. రాష్ట్రంలో ఏఒక్క బడి మూత పడడానికి వీలు లేదని స్వయంగా సీఎం రెవంత్‌రెడ్డి పలుమార్లు చెప్పారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. మండలంలోని రేఖానాయక్‌తండా, చోక్లా తండా, శాంతినగర్ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు తెరుచుకోవడం లేదు. ఇక్కడి ఉపాధ్యాయులు ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో మరో చోటుకి వెళ్లిపోయారు. ఈ పాఠశాలలు దూర ప్రాంతంలో ఉండడంతో ఇక్కడికి రావడానికి ఉపాధ్యాయులు ముందుకు రావడంలేదు. దీంతో పాఠశాలలు మూత పడ్డాయి. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గత్యంతరం లేక తల్లిదండ్రులు తమతో పాటు పనులకు తీసుకువెళ్తున్నారు. కొందరు ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలు తెరిపించేలా చర్యలు చేపట్టాలని తండాల ప్రజలు కోరుతున్నారు.

రేఖ్యానాయక్ తండాలో మూతపడ్డ ప్రభుత్వ పాఠశాల

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలను అరెస్ట్ చేసిన జహీరాబాద్ పోలీసులు

అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు

కోహీర్, జూలై 15: నిరుద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని సచివాలయ ముట్టడి పిలుపుతో ఆదివారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ మాట్లాడుతూ ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, రూ.4వేల నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. అక్రమ అరెస్ట్‌లు ఉద్యమాలను ఆపలేవన్నారు. ఇది ప్రజాపాలనా.. లేకా పోలీసుల పాలనా అని ప్రశ్నించారు. పాలన ఇలాగే కొనసాగితే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతామన్నారు. అరెస్టయిన వారిలో డివిజన్ ఉపాధ్యక్షుడు పరశురామ్, ఫయాజ్, రఘు, తదితరులు ఉన్నారు.

బీహెచ్ఈఎల్‌లో ఎస్టీ కమిషన్ సభ్యుడు

రామచంద్రాపురం, జూలై 15: బీహెచ్ఈఎల్‌ను షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ సందర్శించారు. సోమవారం బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్‌లో ఆయన్ను హెచ్‌పీఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబీ రాజా, హెచ్ఆర్ జీఎం శ్రీనివాసరావు ఘనంగా స్వాగతం పలికారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణలో ఆయన మొక్క నాటారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పరిశ్రమలోని వివిధ విభాగాలను ఆయన సందర్శించారు. ఫ్యాక్టరీలో ఉత్పత్తి కేంద్రాలను చూశారు. బీహెచ్ఈఎల్ పరిశ్రమ గురించి తెలుసుకున్నారు. అనంతరం

బీహెచ్ఈఎల్‌లో మొక్క నాటుతున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్

ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి మేనేజ్‌మెంట్‌తో ప్రత్యేకంగా చర్చించారు. ఆయన్ను వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి మాట్లాడి వివరాలు సేకరించారు. భెల్ అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

జిన్నారం, జూలై 15: మండల కేంద్రం జిన్నారంలో నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఊట్ల గ్రామానికి చెందిన గంట మంజులవాణి నందకుమార్, సురారానికి చెందిన పర్శ శ్రీశైలం సోమవారం రూ.2.51లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వడ్ల ఆనంద్, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్, లక్ష్మణ్, రాజు, శ్రీకాంత్, రాము, మహేందర్, నాగభూషణం పాల్గొన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 15: ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోనిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను అదనపు కలెక్టర్ మాధురీతో కలిసి స్వీకరించారు. మొత్తం 75 అర్జీలు అంగా, ఇందులో రెవెన్యూ, ఆరోగ్య, విద్యా, సంక్షేమ, పంచాయతీరాజ్, తదితర శాఖలకు సంబంధించి ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మజారాణి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రూ.2.95 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మల్లయ్య

అందోల్, జూలై 15: అందోల్-జోగిపేట మున్సిపల్ అభివృద్ధికి రూ.2.95 కోట్లతో 27 అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ చైర్మన్ మల్లయ్య తెలిపారు. సోమవారం చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని వార్డుల్లో పారిశుధ్య పనుల నిర్వహణతోపాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డివైడర్ల మధ్యలో లైట్లకు మరమ్మతులు, వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్ ఇతర పనులు చేపట్టేందుకు తీర్మానించారు. మొత్తం 27 అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కాగా మున్సిపల్‌కు మరింత ఆదాయం సమకూరే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు సూచించగా మున్సిపల్ పరిధిలోని 12 దుకాణాలు వేలంపాట వేయడం ద్వారా మరింత ఆదాయం వస్తుందని కమిషనర్ తిరుపతి తెలిపారు. వినాయకచవితి, దసరా ఉత్సవాల నిర్వహణకు సైతం నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, చిట్టిబాబు, నాగరాజు, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్, జూలై 15: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి 138 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం వర్తించని పరిస్థితుల్లో ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందిన పేదలను ఆదుకునే దిశగా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

అలీసాబ్ కుంటలో రసాయన వ్యర్థాల డంపు

జిన్నారం, జూలై 15: ఖాజీపల్లి పారిశ్రామికవాడ సమీపంలోని అలీసాబ్ కుంటలో సోమవారం రసాయన వ్యర్థాలను డంప్ చేశారు. మధ్యాహ్నం సమయంలో టిప్పర్ల ద్వారా రసాయన వ్యర్థాలను అలీసాబ్ కుంటలోకి తీసుకెళ్లి డంప్ చేస్తుండగా ఖాజీపల్లి గ్రామస్తుడు ఆకుల ప్రభాకర్ గుర్తించి అడ్డుకున్నాడు. అప్పటికే నాలుగైదు టిప్పర్ల వ్యర్థాలను డంప్ చేశారు. గ్రామస్తులకు, పీసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఖాజీపల్లి గ్రామాన్ని కాలుష్యం నుంచి కాపాడాలని ఓవైపు పోరాటం చేస్తుంటే అలీసాబ్ కుంటలో రసాయన వ్యర్థాలను డంప్ చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీబీ అధికారులు స్పందించి శాంపిల్స్ సేకరించి చర్యలు తీసుకోవాలని కోరారు.



వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కోహీర్, జూలై 15: తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు ఆందోళన చేపట్టారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమకు సకాలంలో వేతనాలు అందించాలని క్యాంపు కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చేర్పించాలి

కొండాపూర్, జూలై 15: అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని హరిదాస్‌పూర్ చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీలలో చేర్పించాలని అంగన్‌వాడీ టీచర్ ఏసుమణి కోరారు. ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని, అంగన్‌వాడీలో అమ్మ ప్రేమను చూపిస్తూ ఆట పాటల విద్య అందిస్తారని పేర్కొన్నారు.

నిందితులను పట్టుకొని న్యాయం చేయండి

జిన్నారం, జూలై 15: మండలంలోని లక్ష్మీపతిగూడెంలో భారీ దొంగతనం జరిగింది. కుటుంబ సభ్యులు తీర్థయాత్రలకు వెళ్లి వచ్చేలోపు దొంగలు 16 తులాల బంగారం, రూ.3.20లక్షల నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు క్లూస్ టీంతో విచారణ జరిపారని, సీసీ కెమెరాలు పరిశీలిస్తూనే ఉన్నారని బాధితుడు బొరంపేట ఆంజనేయులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. ఆంజనేయులు కుటుంబ సభ్యులు జూన్ 26న తీర్థయాత్రలకు వెళ్లారు. జూలై 6న ఇంటికి తిరిగి వచ్చే సరికి తలుపులు తీసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ విజయ్‌రావు సిబ్బందితో వచ్చి పరిశీలించి క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరించారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని, కేసు విచారణ చేపట్టిన ఎస్ఐ అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారని బాధితుడు వాపోయాడు. జిన్నారం ఎస్ఐగా నాగలక్ష్మి ఇటీవల బాధ్యతలు తీసుకున్నారు. దొంగతనం కేసు వివరాల కోసం అమీన్‌పూర్ బదిలీ అయిన ఎస్ఐ విజయ్‌రావును సంప్రదిస్తే అలమరా పాతది కావడంతో క్లూస్ టీంకు ఫింగర్ ప్రింట్లు లభించలేదని, సీసీ కెమెరాలను వావిలాలలో సిబ్బంది పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈకేసు విచారణ కోసం ప్రత్యేకంగా కానిస్టేబుల్‌ను నియమించినట్లు తెలిపారు. దొంగతనంతో చాలా నష్టపోయామని, పోలీసులు దొంగలను త్వరగా పట్టుకొని నగదు, బంగారాన్ని అప్పగించాలని బాధితుడు ఆంజనేయులు వేడుకున్నాడు.

క్రషర్ల అనుమతులు రద్దు చేయాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మాదారం జేఏసీ నాయకులు

జిన్నారం, జూలై 15: మాదారం పరిధిలోని సర్వే నంబర్ 210లో ఉన్న కంకర క్రషర్లు, క్వారీల అనుమతులను రద్దు చేయాలని గ్రామ పోరాట కమిటీ జేఏసీ నాయకులు సోమవారం జిల్లా అధికారులను కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా మైన్స్, ఇరిగేషన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అధికారులు సానుకూలంగా స్పందించారని, క్రషర్లు, క్వారీలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా అధికారులను కలిసిన వారిలో జేఏసీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, మాజీ సర్పంచ్ విజయ్‌గౌడ్, గణేశ్, బాబు, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూస్తాం

రామచంద్రాపురం, జూలై 15: రామచంద్రాపురం డివిజన్‌లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్‌లోని కాకతీయనగర్‌లో సొసైటీ కార్యాలయం ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా మంజూరైన బోరుకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అవసరమైన చోట బోర్లను వేయిస్తామన్నారు. డివిజన్ పరిధిలో నిరంతరం నీరు లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నరేంద్రబాబు, సంజీవరెడ్డి, అమృత్ సాగర్, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్, రమేశ్‌బాబు, ఉమాశంకర్, వెంకట్‌రావు, సీఎం మల్లేశ్, కుమ్మరి సత్యనారాయణ పాల్గొన్నారు.

బోరుకు భూమిపూజ చేసి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

వసతిగృహంలో అధికారుల విచారణ

హత్నూర బీసీ బాలుర వసతిగృహంలో విచారణ చేపట్టిన జిల్లా అధికారి

హత్నూర, జూలై 15: మండల కేంద్రమైన హత్నూర బీసీ బాలుర వసతిగృహంలో సమయానికి విద్యార్థులకు టిఫిన్, భోజనం పెట్టడంలేదని సోమవారం పలు దినపత్రికల్లో వచ్చిన వార్తా కథనాలకు స్పందించిన జిల్లా బీసీ సంక్షేమ సహాయ అధికారి భాగ్యలక్ష్మి విచారణ చేపట్టారు. సోమవారం హాస్టల్‌ను సందర్శించిన ఆమె విద్యార్థులతోపాటు వార్డెన్, సిబ్బందిని విడివిడిగా విచారించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులపై చేపట్టిన విచారణ నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పిరామల్ ఫార్మాలో సీఐటీయూ విజయం

కోహీర్, జూలై 15: దిగ్వాల్‌లోని పిరామల్ ఫార్మా పరిశ్రమలో సోమవారం నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ విజయం సాధించింది. మొత్తం 137ఓట్లకు సీఐటీయూ అధ్యక్షుడు చుక్కరాములుకు 68 ఓట్లు, హిందుస్థాన్ మజ్దూర్ సంఘం అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డికి 53ఓట్లు, ఎట్టీవ్ యూనియన్ అధ్యక్షుడు ఎం.జీ రాములుకు 16ఓట్లు లభించాయి. దీంతో సీఐటీయూ అధ్యక్షుడు చుక్కరాములు 15ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు కార్మిక శాఖ

సంబురాల్లో సీఐటీయూ నాయకులు

ఎన్నికల అధికారులు ప్రకటించడంతో సీఐటీయూ నాయకులు, కార్మికులు సంబురాలు చేసుకున్నారు. రామ్‌చందర్, మహిపాల్, నర్సయ్య పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలు

పటాన్‌చెరు, జూలై 15: బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. సోమవారం ఎస్సీ రూపేశ్ వివరాలు వెల్లడించారు. పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 మే 31న మూడున్నరేండ్ల కూతురుపై తన స్నేహితుడు, పొరుగింట్లో నివసించే ఇటిక్యాల నవీన్ అత్యాచారం చేశాడని తండ్రి ఫిర్యాదు చేశాడు. పటాన్‌చెరు పట్టణంలోని ఆల్విన్ కాలనీలో ఆడుకోవడానికి వెళ్లిన చిన్నారిపై నవీన్ అత్యాచారం చేశాడని, కఠిన శిక్ష వేయించాలని కోరాడు. అప్పటి ఎస్‌హెచ్‌వో ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటి డీఎస్పీ సీతారాం ఆదేశాల మేరకు నిందుతుడిని పట్టుకొని నేరాన్ని రుజువు చేశారు. స్పెషల్ పోక్సో మెజిస్ట్రేట్ జయంతి నిందితుడు ఇటిక్యాల నవీన్(32)కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.20వేల జరిమానాను విధిస్తూ సోమవారం తీర్పునిచ్చారు. జరిమాన చెల్లించడంలో విఫలమైతే మరో ఏడాది సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. నిందుతుడికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులైన ఎస్‌హెచ్‌వో ప్రభాకర్, డీఎస్పీ సీతారాం, ప్రస్తుత ఎస్‌హెచ్‌వో ప్రవీణ్‌రెడ్డి, స్పెషల్ పీపీ కృష్ణ, భరోసా లీగల్ సపోర్టు పర్సన్ సౌజన్య, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కృష్ణ, ధనుంజయ్, కోర్ట్ లైజనింగ్ అధికారి సత్యనారాయణలను ఎస్పీ అభినందించారు.

అన్నారంలో వ్యక్తి అదృశ్యం

గుమ్మడిదల, జూలై 15: అన్నారం ప్రకృతి నివాస్‌లో నివాసముంటున్న వ్యక్తి అదృశ్యమైయ్యాడు. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రకృతి నివాస్‌లో ఉంటున్న మల్లె వెంకటసుబ్బయ్యకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు. బాలనగర్‌లోని బీహెచ్ఈఎల్‌లో డిప్యూటీ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 13వ తేదీన రోజుమాదిరిగానే డ్యూటీకి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వెంకటసుబ్బయ్య(48) ఆరోజు డ్యూటీకి వెళ్లలేదు. సాయంత్రం తిరిగివస్తాడు అనుకున్న భార్య వోర్సువంశీ ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. దీంతో ఆయన ఆచూకీ కోసం తెలిసిన వారి వద్ద, బంధువులను అడిగి తెలుసుకోగా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌ను వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

కంది, జూలై 15: రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధనలు తొలిగించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏండ్లుగా రేషన్‌కార్డులు జారీ కాలేదని, రైతు కుటుంబం గుర్తింపునకు ఆహార భద్రత కార్డు నింబంధన పెట్టడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రుణమాఫీ నిబంధనలను వ్యతిరేకిస్తూ సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ నిబంధనలతో అనేక మంది అర్హత కోల్పోతారని, అప్పున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు.

'మా భూములను తిరిగి ఇవ్వాలి'



తహసీల్దార్ భిక్షపతికి వినతిపత్రం ఇస్తున్న జిన్నారం రైతులు

జిన్నారం, జూలై 15: జిన్నారం సర్వేనంబర్ 1లోని అసైన్డ్ భూములను టీజీఐఐసీ ద్వారా తీసుకొని చేసిన హెచ్ఎండీఏ లేఔట్‌ను రద్దు చేసి భూములను తిరిగి ఇవ్వాలని కోరుతూ బాధిత రైతులు సోమవారం తహసీల్దార్ భిక్షపతికి వినతిపత్రం అందజేశారు. నాలుగేండ్ల క్రితం సర్వేనంబర్ 1లోని 420 ఎకరాల అసైన్డ్ భూములను తీసుకొని ఇప్పటివరకు తమకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు బాధిత రైతులు తెలిపారు. కేసు హైకోర్టులో ఉండగానే మా భూముల్లో టీజీఐఐసీ, హెచ్ఎండీఏ అధికారులు నిర్మాణాలు జరుపుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి న్యాయం చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్తామన్నారు. గతంలో గ్రామ అవసరాల కోసం కేటాయించిన 20 ఎకరాల మిగులు భూమిలో తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారికి 120 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, నాయకులు, రైతులు నరేశ్, విట్టల్, నరేందర్, వెంకటేశ్, దుర్గయ్య, రమేశ్, వెంకటేశ్‌గౌడ్, కోటేశ్‌గౌడ్, పెంటయ్య, యాదయ్య, రాములు, రాంచందర్, భిక్షపతి, ప్రదీప్‌గౌడ్, సుదర్శన్, రాము తదితరులు పాల్గొన్నారు.

309 గ్రాముల పాపిస్ట్రా పౌడర్ స్వాధీనం

నిందితుడిని అదుపులోకి తీసుకొని పాపిస్ట్రా పౌడర్‌ను చూపుతున్న పోలీసులు

మునిపల్లి, జూలై 15: గుట్టుచప్పుడు రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న బస్సులో ఓ వ్యక్తి 309 గ్రాముల పాపిస్ట్రా పౌడర్‌ను తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం మండలంలోని కంకోల్ శివారులోని డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద ఉన్నత అధికారుల అదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కంకోల్ టోల్‌ప్లాజా వద్ద తనిఖీ చేస్తున్న క్రమంలో రాజస్థాన్ నుంచి వస్తున్న బస్సును ఆపి తనిఖీలు నిర్వహించడంతో బస్సులో ప్రయాణిస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. అతడి నుంచి 309 గ్రాముల పాపిస్ట్రా పౌడర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పాపిస్ట్రా పౌడర్‌ను హెరాయిన్ తయారీలో వినియోగిస్తారని తెలిపారు. ఈ ముడి పదార్థాన్ని రాజస్థాన్‌లో ఒక కేజీ రూ.50వేలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తిసుకువచ్చి లారీ డ్రైవర్లకు రూ.3వేలకు 50 గ్రాముల చొప్పున అమ్ముతున్నట్లు నిందితుడు చెప్పినట్లు అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.

వాన కోసం వరద పాయసం

బిలాల్‌పూర్‌లో వరద పాయసం నిర్వహిస్తున్న కోహీర్ ప్రజలు

కోహీర్, జూలై 15: మండలంలోని బిలాల్‌పూర్ మునీశ్వరుడి విగ్రహం వద్ద కోహీర్ పట్టణానికి చెందిన భక్తులు సోమవారం వరుణుడి కటాక్షం కోసం వరద పాయసం నిర్వహించారు. నారింజ వాగు ప్రారంభమయ్యే మునీశ్వరుడి పాదాల వద్ద వరద పాయసాన్ని సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. రైతన్నలు సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని వరుణుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి, గణేశ్‌రెడ్డి, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కంగ్టిలో హనుమాన్ ఆలయానికి నెత్తిపై బిందెలతో వెళ్తున్న గ్రామస్తులు

హనుమాన్ ఆలయంలో జలాభిషేకం

కంగ్టి, జూలై 15: వర్షాలు విస్తారంగా కురవాలని కంగ్టి గ్రామంలోని ప్రజలు స్థానిక హనుమాన్ మందిరంలో ఆంజనేయస్వామి విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దబావి నుంచి 1008 బిందెలతో జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

హత్నూర, జూలై 15: హత్నూర మండలం లింగాపూర్ గ్రామం నుంచి గుండ్లమాచునూర్ ఆదర్శ పాఠశాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం నర్సాపూర్ డిపో మేనేజర్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామం నుంచి గుండ్లమాచునూర్ ఆదర్శ పాఠశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు వెళ్లడంతో బస్సు సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

హత్నూర, జూలై 15: ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. సంగారెడ్డి మండలం గౌడిచెర్లకు చెందిన సాదుల్‌నగర్ మధు (22) ఆదివారం అర్ధరాత్రి కారులో గుండ్లమాచునూర్ నుంచి